# Visit of Foreign Secretary of UK to India (December 14-17, 2020)

December 14, 2020

## భారత్‌లో యూకే విదేశాంగ మంత్రి పర్యటన (డిసెంబర్ 14-17, 2020)

డిసెంబర్ 14, 2020

1. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ఎంపీ, విదేశాంగ, కామన్వెల్త్ మరియు అభివృద్ధి వ్యవహారాల మంత్రి రైట్ హానరబుల్ డొమినిక్ రాబ్, 2020 డిసెంబర్ 14 నుంచి 17 వరకు భారత్‌లో పర్యటించనున్నారు.

2. న్యూఢిల్లీలో తన పర్యటన సమయంలో శ్రీ రాబ్, విదేశీ వ్యవహారాల మంత్రి డా. సుబ్రమణ్యం జైశంకర్‌తో 15 డిసెంబర్ 2020న ద్వైపాక్షిక, పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరుపుతారు. పర్యావరణం, అడవులు మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ ప్రకాశ్ జవదేకర్ అలాగే విద్యా శాఖ మంత్రి శ్రీ రమేశ్ పోఖ్రియాల్‌లతో కూడా ఆయన అధికారికంగా సమావేశం అవుతారు.

3. ఈ పర్యటన సందర్భంగా, శ్రీ రాబ్ బెంగళూరు వెళ్లనున్నారు, అక్కడ 17 డిసెంబర్ 2020న కర్ణాటక ముఖ్యమంత్రిని ఆయన కలుసుకుంటారు.

4. 2004 నుంచి భారత్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్నాయి, క్రమంతప్పకుండా అత్యున్నత స్థాయి సంప్రదింపులను జరపడం ద్వారా వివిధ రంగాల్లో తమ సహకారాన్ని పెంపొందించుకుంటూ వస్తున్నాయి. వాణిజ్యం, రక్షణ, వాతావరణం, వలసలు మరియు మొబిలిటీ, విద్య మరియు ఆరోగ్య రంగాల్లో కోవిడ్ తదనంతర అలాగే బ్రెగ్జిట్ అనంతర పరిస్థితుల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి శ్రీ రాబ్ పర్యటన బాటలు వేయనుంది.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 14, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.